

# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 18 | ఆగష్టు | 2023 | పేజీలు : 7


# ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

## కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, ఆగస్టు 17(మనం బ్యూరో) :** నూతన ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో స్వీప్ కార్యక్రమంలో భాగంగా చేపట్టబోయే 5కె రన్ నిర్వహణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగంపై ఓటర్లలో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని స్వీప్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 19న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 5కె రన్ నిర్వహించనున్నట్లు, ఇట్టి రన్ ను నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే భావనతో చేపడుతున్నట్లు ఆయన అన్నారు. యువ ఓటర్లు, నూతన ఓటర్లను ఎక్కువ సంఖ్యలో ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. బూత్ లెవల్ అధికారులు అందరూ పాల్గొనేలా చూడాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, మెప్మా సంఘాలు పాల్గొనేలా కార్యాచరణ చేయాలన్నారు. 5కె రన్ లో కేవలం రన్ నే కాకుండా ఓటర్లలో అవగాహన, స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుంగా ఓటు వేసేలా చైతన్య పరచాలన్నారు. ఓటరుగా నమోదు ఉన్నది, పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉన్నది తదితర వివరాలు తెలుసుకోవడానికి యాప్ డౌన్లోడ్ పై అవగాహన చేయాలన్నారు. ఓటు హక్కు పై కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయాలన్నారు. 5కె రన్ ప్రారంభం, ముగింపు ప్రదేశాల్లో మొబైల్ డిమాన్ స్ట్రేషన్ వాహనాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. సమీక్ష లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ఒక్క చూపులో అర్థం అయ్యేలా కరపత్రాల రూపకల్పన చేయాలని, 5కె రన్ చేపట్టే ప్రాంతం, చుట్టుప్రక్కల పంపిణీ చేయాలని, 5కె రన్ లో భాగస్వామ్యం అయ్యేవారికంటే 10 రెట్లు ఆయా ప్రదేశాల్లో ఉన్నవారికి అవగాహన కలిగేలా చూడాలన్నారు. ఇంటర్, ఇంజనీరింగ్ కళాశాలల, సైక్లింగ్, వాకర్, స్పోరట్స్ అసోసియేషన్ల సభ్యులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఎస్బి ఏసీపీ ప్రసన్న కుమార్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆర్సీవోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పనకు నివేదికలు అందచేయండి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

**– మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 17 (మనం ప్రతినిధి) :** అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పనకు నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు . గురువారం ఐడిఓసి మిని సమావేశపు హాలులో పోషణవాటిక , నిత్యావసర వస్తువులు సరఫరా , న్యూట్రి గార్డెన్లు ఏర్పాటు , అంగన్వాడి భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పక్కా భవనాలున్న అంగన్వాడీ కేంద్రాల్లో 100 పోషణ వాటిక , 100 ఆర్డీ ప్లాంట్లు , 100 రెయిన్వాటర్ సంరక్షణకు ఎంపిక చేయాలని సూచించారు . ప్రతి నెలా 10 వ తేదీలోగా చిన్నారులకు గ్రోత్ మానిటరింగ్ డ్రైవ్ పూర్తి చేయాలని , వివరాలను పోషణ్ ట్రాకర్లో నమోదులు చేయాలని చెప్పారు . జిల్లాలో తీవ్ర పోషణ లోపం ఉన్నట్లు గుర్తించిన 683 మంది , అలాగే అతితీవ్రపోషణ లోపం ఉన్నట్లు గుర్తించిన 2293 చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని చెప్పారు . ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో పోషణలోపాలను అధిగమించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు . గృహ హింసకు గురయ్యే మహిళల సంరక్షణకు ఏర్పాటు చేసిన సఖి కేంద్రం 24 గంటలు పనిచేస్తుందని , 13 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు . 1098 కాల్ సెంటర్కు కానీ నేరుగా సఖి కేంద్రానికి వచ్చి పిర్యాలు చేసిన తక్షణం స్పందించి చర్యలు చేపట్టాలని చెప్పారు . చిన్నారులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో న్యూట్రి గార్డెన్లు ఏర్పాటు చేశామని , న్యూట్రి గార్డెన్లు నిర్వహణ , ఏర్పాటుపై నివేదికలు అందచేయాలని ఆదేశించారు . మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు జరిగే కార్యక్రమాలు పర్యవేక్షణకు సిడిపిఓలకు బాధ్యతలు అప్పగించేందుకు జాబితా సిద్ధం చేయాలని మహిళా శిశు సంక్షేమ అధికారిని ఆదేశించారు . దివ్యాంగులకు ఆర్థిక సాయం అందించేందుకు ఆన్లైన్ పోర్టల్లో వచ్చిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు అందచేయాలని సిడిపిఓలను ఆదేశించారు . జిల్లాలోని 2060 అంగన్వాడీ కేంద్రాల్లో 853 భవనాలకు సొంత భవనాలు , 755 అద్దె , 452 రెంట్ ఫ్రీ భవనాలలోని చిన్నారులకు , బాలింతలకు , గర్భిణిలకు బాలామృతం , స్పాట్ ఫీడింగ్ అందచేస్తున్నట్లు చెప్పారు . 3 నుండి 6 సంవత్సరాలలోపు విద్యార్థులకు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు . మణుగూరులోని బాలల సంరక్షణ కేంద్రంలో సౌకర్యాల పై నివేదికలు అందచేయాలని చెప్పారు . జనవరిలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్లో 31 మందిని , జూలైలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో 33 మంది చిన్నారులను గుర్తించి వారి సంరక్షణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు . సిఎస్ఆర్ , ఎస్ఆసిపి నిధులతో నిర్మిస్తున్న అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ ప్రగతిపై నివేదికలు అందచేయాలని , అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని 2లో..



# ఉద్యోగం ఒకచోట... నివాసం మరోచోట..?

- స్కూళ్లకు పంతులు డుమ్మా
- ఉద్యోగానికి రాకుండా వారిలో వారికే సహకారం
- ఆరు బయట పిల్లలు
- ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఏమిటి పరిస్థితి అని ప్రశ్నిస్తున్న స్థానికులు
- అధికారులు చర్యలు తీసుకునేనా..?

4 లో

# బిఆర్ఎస్‌లో చేరిన తెల్లం వెంకట్రావ్

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్**



**ఖమ్మం, ఆగష్టు 17(మనం న్యూస్):** ఇటీవల కాంగ్రెస్‌లో చేరి యూటర్న్ తీసుకున్న భద్రాచలంలోని ప్రముఖ వైద్యులు తెల్లం వెంకట్రావ్ తిరిగి బిఆర్ఎస్ గూటికి చేరారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్‌లో పార్టీలోకి చేరారు. వెంకట్రావ్‌కు పార్టీ కండువా కప్పి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట మాదిరిగానే భద్రాద్రి రామాలయాన్ని సైతం సీఎం కేసీఆర్ అద్భుతంగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. భద్రాద్రిలో శాశ్వత వరద నివారణకు గోదావరికి కరకట్టలు కట్టాల్సిన బాధ్యత తమపైనే ఉన్నదని, సంకల్పబలం ఉన్న కేసీఆర్తోనే సాధ్యమని చెప్పారు. భద్రాద్రి థర్మల్ పవర్ విస్తరణ జరిగి తీరుతుందని, రాష్ట్రంలోనే బెస్ట్ కలెక్టరేట్, బెస్ట్ మెడికల్ కాలేజీ భద్రాద్రి కొత్తగూడెంలోనే ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఖమ్మం జిల్లా నుంచి ఒకే ఒక్క ఎమ్మెల్యేను గెలిపించినా సీఎం కేసీఆర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈసారి ఎన్నికల్లో పదికి పది సీట్లలో బీఆర్ఎస్ను గెలిపించుకుని కేసీఆర్కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ మాలోత్ కవిత, ఎంఎల్సీ తాతామధు, మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో మోటార్ బైక్ భారీ ర్యాలీ



**ఇల్లందు, ఆగస్టు 17 (మనం న్యూస్)ః** ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ అధ్యక్షతన కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు కరెంట్ ఆఫీస్ నుండి జీకే గవర్నమెంట్ హాస్పిటల్ జగదాంబ సెంటర్ ల మీదుగా గోవింద్ సెంటర్ వరకు ద్విచక్ర వాహనాల తో పాటు కార్లు భారీ జన సందోహం నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డ డేనియల్, బానోత్ విజయలక్ష్మి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇంటికో ఉద్యోగం అని చెప్పి కెసిఆర్ ఇంట్లో అందరికీ పదవులు కట్టబెట్టుకున్నాడని అందరికీ పదవులు కట్టబెట్టుకున్నాడని కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తే డబ్బా ఇళ్లని హేళన చేసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ప్రజలకు నమ్మ పలికి నేటికీ డబల్ బెడ్ రూమ్ చూసేలేదని విమర్శించారు ప్రజలకు ప్రజలకు చెందవలసిన సొమ్మునంతటిని కాలేశ్వరం ప్రాజెక్టుకు బ్యాంకు నుండి సొమ్ము మలుచుకున్నాడని లక్షల కోట్ల రూపాయలు కమిషన్ల పేర్లతో దన్నుకున్నాడని నిందించారు. ఎన్నికల టైం లో కొత్త కొత్త పథకాలను సృష్టిస్తూ ఆయా మండలాలలో వాళ్లకు సంబంధించిన కార్యకర్తలకు తూర్పు మంత్రంగా అందించినట్టుగా ప్రజలను నమ్మబలికి గెలిచాక వాటి ఊసు లేకుండా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీ ఇస్తుందని కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రసంగాలు చేస్తూ నిందిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, ఐ ఎన్ టి సి నాయకులు మహబూబ్, డాక్టర్ బిందుపల్లవి, గూగుల్ దేవా నాయక్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 17 (మనంప్రతినిధి)ః** గుర్తు తెలియని మృత దేహంపై చుంచుపల్లి పోలీసులు విచారణ చేస్తున్నారు. చుంచుపల్లి మండలం నంద తండా గ్రామ చివరలో గోధుమ వాగు పక్కన గల చెట్టు కి ఒక మగ వ్యక్తి గేరు వైర్ తో ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడని, ఇతను బహుశా 5 రోజుల క్రితం చనిపోయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు నలుపు రంగుప్యాంట్ స్కై బ్లూ కలర్ ఆఫ్ టీ షర్ట్ ధరించి ఉన్నాడని, ఎత్తు సుమారు 5 .6 అడుగులు ఉంటాడనిమృతదేహం గురించి ఏదైనా వివరాలు తెలిస్తే 8712682033, 8712682034 నెంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# బోనమెత్తిన గుండాల..



**గుండాల, ఆగస్టు 17 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని మహిళలందరూ గురువారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని బోనమెత్తి ముత్యాలమ్మ, బొడ్రాయిల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ముత్యాలమ్మ గుడి నిర్మించిన దాత తిరుక్కుళ్లూరి వెంకటేశ్వర్లు, హరిప్రియ ముత్యాలమ్మ కు అభిషేకం చేశారు.అనంతరం మండల కేంద్రంలోని మహిళలందరూ ఉదయాన్నే లేచి తల స్నానాలు చేసి ప్రత్యేక నైవేద్యాలు చేసి బోనం చేసుకొని వచ్చి అమ్మవార్లకు సమర్పించారు.మహిళలు పిల్లా పాపలు, పాడి గేదెలు చల్లంగా ఉండాలని, వర్షాలు విపరీతంగా కురవాలని పంటలు బాగా పండాలని అమ్మవార్లను మొక్కుకొని బోనాలు సమర్పించారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ గా లకావత్ వెంకటేశ్వర్లు

## దిశ లో పనితీరుకు వరించిన పదవి



**భద్రాచలం, ఆగష్టు 17(మనం న్యూస్) :** ఆత్మ కమిటీ చైర్మన్ గా లకావత్ వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుందనటంలో ఎలాంటి అతియోక్తి లేదు. అందుకు ఉదాహరణ లకావత్ వెంకటేశ్వర్లు నియామకం. తల్లిదండ్రులుది వ్యవసాయ నేపద్య కుటుంబం. విద్యార్థి దశలోనే సామాజిక సేవ, రాజకీయాలపై చురుగ్గా పాల్గొనే వాడు. ఎంఏ బీఈడీ పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు రాకపోవడంతో, రాజకీయాలపై దృష్టి సారించారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ప్రోత్సాహంతో దిశ కమిటీ మెంబర్గా పనిచేస్తూ మహిళ హక్కుల కోసం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడంలో తీవ్రంగా కృషి చేశారు. ఆ పనితీరు నచ్చి బాలసాని లక్ష్మీనారాయణ, మహబూబాద్ ఎంపీ కవిత, ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగ కాంతారావు మరింతగా ప్రోత్సహించారు. అందులో భాగంగానే ఆత్మ కమిటీ చైర్మన్ గా లకావత్ వెంకటేశ్వర్లను నియమించారు. ఆత్మ కమిటీ చైర్మన్ గా రైతులకు నూతన వంగడాలు, అధునాత పరికరాలు పై అవగాహన, వ్యవసాయ పై రైతులకు అవగాహన కల్పించడానికి సమర్దుడైన వ్యక్తి లకావత్ వెంకటేశ్వర్లు అని నియమించారు .ఈ సందర్భంగా లకావత్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తన భుజస్కందాలపై పెట్టిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మహబూబాద్ ఎంపీ కవిత, పి నపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగ కాంతారావు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బొగ్గుగనులు ఏర్పాటుచేసి ఇల్లందును బతికించాలి

## జి ఎల్ బి కే ఎస్ ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య డిమాండ్

## 35శాతంలాభాల బోనసు ఇవ్వాలి

## సమస్యల పరిష్కారానికి నల్లబ్యాడ్జీలతో గనికార్మికుల నిరసన



**ఇల్లందు, ఆగస్టు 17 (మనం న్యూస్)ః** ఇల్లందు జి ఎల్ బి కే ఎస్ ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు ఏరియా సి ఎస్ పి వర్క్ షాప్ లో కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జె సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థకు పుట్టిల్లు ఇల్లందు ప్రాంతంలో అపారమైన బొగ్గు ఖనిజం ఉందని పాలకుల ప్రజావ్యతిరేక విధానాలు, యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఇల్లందు నేడు స్మశానంగా మారిందని, నూతనగనుల తవ్వకంతో ఇల్లందును బతికించాలని కోరారు. 11వ వేతన వప్పందపు ఏరియర్స్ ను ఆగస్టు జీతాలతో కలిపి ఇవ్వాలని,2023 వార్షిక లాభాల నుండి 30 శాతం బోనసు ఇవ్వాలని,ఉద్యోగ నియామకానికి 40 సంరాల పరిమితి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం 1998 నాటికి కంపెనీలో ఉన్న పారిశ్రా మిక సంబంధాలను కొనసాగించాలని సెంట్రల్ కార్మికశాఖ ఇచ్చిన ఆదేశాలను, కార్మిక సంఘాల చట్టాలను ఉల్లంఘిస్తున్నదని వివరించారు. అన్ని కార్మిక సంఘాల ను మైన్స్,సేఫ్టీ తదితర కమిటీలలో నియమించాలని ఆయన చెప్పారు. కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రమోషన్ లు ఇచ్చి భర్తి చేయాల ని,190/240 హాజర్లు పూర్తిచేసిన బదిలీ వర్కర్స్ ను జనరల్ మజ్దూర్లుగా పర్మినెంటు చేయాలని,టెక్నిషియన్స్ కు హెల్పర్స్ ను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.బొగ్గుగనుల అమ్మకాలు అడ్డుకోవ డంలో,మెరుగైన వేతనాలుసాధించ టంలో వేజ్ బోర్డు సంఘాలు విఫలం అయ్యాయని ఆరోపించారు.నల్లబ్యాడ్జీలతో గనికార్మికుల నిరసన.కార్మిక సమస్తల పరిష్కారానికి జి ఎల్ బి కే ఎస్ పిలుపు మేరకు గని కార్మికులు నల్ల బ్యాడ్జీలతో గని కార్మికులు ధరించి నిరసన తెలిపారు.ఈ కార్తక్రమానికి ఐఫ్ టియుజిల్లాప్రధానకార్యదర్శి,ఎండి.రాసుద్దిన్,కొండపల్లిశ్రీనివాస్,వ ్హేందర్,సాయి,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను తనిఖీ చేసిన జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమాధికారి

**– చట్ట ప్రకారం నర్సరీలు నిర్వహించాలి**

**– నకిలీ విత్తనాలు నారు పంపిణీ చేస్తే పిడి యాక్ట్**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 17 (మనం ప్రతినిధి) :** గురువారం నాడు ఇల్లందు, టేకులపల్లి, పాల్వంచ, సుజాతనగర్, జూలురుపాడు తదితర మండలాల్లో గల మిరప మరియు కూరగాయల నర్సరీలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తనిఖీచేసి నర్సరీదారులకు పలు సూచనలు సాంకేతిక సలహాలు తెలియజేశారు. నర్సరీ దారులు నాణ్యత ప్రమాణాలు ఉన్న మిరప రకాలను, కూరగాయ రకాలను, బంతిపూలను, ఇతర ఉద్యాన పంటల నారును నర్సరీ చట్టం ప్రకారం పెంచాలని తెలిపారు. నర్సరీ దారులు ఎప్పటి కప్పుడు మేలైన యాజమాన్య పద్ధతులు మరియు ప్రమాణాలు ఆచరించాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందచేసారు. పంట పొలాల్లో అనేక కలుపు మొక్కలు తామర పురుగులకు ప్రత్యామ్యాయ ఆవాసాలుగా పనిచేసే అవకాశం వున్నందున, పంట పొలాల చుట్టూ మరియు గట్ల మీద కలుపు లేకుండా చూసుకోవాలని,ఇమిడాక్లోప్రిడ్ 8 గ్రాములు/కేజి విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని, టన్ను వరకు బాగా కుళ్లిన ఎరువు (ఎఫ్ వై ఎం) లేదా కంపోస్ట్ లో మోటార్హిజియం అనిసోప్లియా లేదా సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ 2కిలోలు/టన్ను చొప్పున సుసంపన్నం చేసి, ఎకరాకు 10 నుండి 12 టన్నుల అట్టి ఎరువును అందిచాలని మరియన్న రైతులకు సూచించారు. ఎకరానికి 200 కేజీల వేప చెక్కను మరియు 500 కేజీల వర్మి కంపోస్ట్ అందించవలెను. మొక్కను ప్రధాన పొలంలో నాటిన పదిహేను రోజుల తర్వాత ఫిప్రొనిల్ 10 జి గుళికలను నేలకు అందించాలని తెలియజేశారు. తామర పురుగుల నుండి నిరోధకతకు పెంపొందిచడానికి మొక్కలకు సరిపడ పొటాష్ ఎరువు అందించాలని, సిఫారసు చేయబడిన మేరకు ఎరువులను అందించాలని, అధిక మొత్తంలో నత్రజని ఎరువుల వినియోగించాలని వివరించారు. మిరపలో మొక్కజొన్న/జొన్న మరియు బోబ్బెరను అంతర పంటగా 10:3:1 వరుసలలో వేసుకోవచ్చని మరియన్న తెలిపారు. [illegible] అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలని, నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలని, నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై, నకిలీ విత్తనాలు, నారు పోసిన వారి పై పిడి యాక్ట్ పెట్టీ, జైలు కు పంపే అవకాశం లేకపోలేదని, జరిమానా కూడా విధించబడుతుందని, లైసెన్స్ లేని నర్సరీ వారి వద్ద నుండి మిరప, కూరగాయల నారును రైతులు కొనగోలు చేయవద్దని మరియన్న రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆరుబయట (ఓపెన్ ఫీల్డ్స్) పెంచే నారు ను కొనుగోలు చేయవద్దని, రైతులు ఉద్యాన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న ఆయిల్ పామ్ రాయితీలు, పండ్ల తోటల రాయితీలు పొందాలని మరియన్న విజ్ఞప్తి చేశారు .ఈ తనిఖీలలో పలువురు నర్సరీదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక

**బూర్గంపహాడ్, ఆగష్టు 17 (మనంన్యూస్)ః** మండలం పరిధిలోని కృష్ణ సాగర్, ముసలమడుగు గ్రామ ఎంచాయతీ లలో గృహ లక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం మండల తహసిల్దార్ కే రాజారావు సర్వే చేశారు. గృహలక్ష్మి పథకం అమలు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను స్వయంగా కలిసి వారి వివరాలు సేకరించి అర్హులైన వారిని గుర్తించి ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు

(మొదటి పేజీ తరువాయి)

పిఆర్ , మహిళ సంక్షేమ అధికారులను ఆదేశించారు . 250 అంగన్వాడీ కేంద్రాలు ఆధునీకరణకు పనులు చేపట్టాలని చెప్పారు . మహిళా శిశు సంక్షేమ శాఖలో వివిద పథకాల ద్వారా చేపట్టిన పనులను నిశిత పరిశీలన చేసి నివేదికలు అందచేయాలని చెప్పారు . అంగన్వాడీ కేంద్రాలకు నిత్యావసర వస్తువులు సరఫరాలో ఎలాంటి జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని రవాణాకు ఇబ్బందులున్న కేంద్రాల జాబితా అందచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు . ఈ సమావేవంలో మహిళా శిశు సంక్షేమ అధికారి సబిత , అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు , ఏసిడిపిఓలు , తదితరులు పాల్గొన్నారు



# సరిలేరు మీకెవ్వరు..

**–ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన ఉపాధ్యాయుడు**

**– విద్యా బోధనతో పాటు సమాజసేవలోనూ మేటి**





**ఆళ్లపల్లి , ఆగస్టు 17 (మనం న్యూస్):** ఉపాధ్యాయ వృత్తిలో చేరిన నాటి నుండి విద్యాబోధనే ప్రపంచంగా విద్యార్థులే తన కుటుంబంగా భావించి విద్యార్థులకు అనునిత్యం తోడ్పాటు అందిస్తూ వారికి అవసరమైన మెటీరియల్స్ ను సమకూరుస్తూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఉపాధ్యాయుడు భూక్య రమేష్. గత 22 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ సహా ఉపాధ్యాయులతో కలగలుపుగా మెలుగుతూ పాఠశాల భవనాన్ని తన స్వగృహంగా భావించి విద్యార్థులను జ్ఞానాన్ని అందిస్తున్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఉపాధ్యాయులు రావడానికి ఆలోచించిన ఈ రోజులలో నేనున్నానంటూ ఆళ్లపల్లి గ్రామానికి చేరుకున్న నాటి నుండి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించిన ఉపాధ్యాయుడు. తను అందించిన విద్యతో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. గత సంవత్సరం వారు విధులు నిర్వహిస్తున్న ఆళ్లపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల మన ఊరు మనబడి కి ఎంపిక అవడంతో పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలిస్తూ దగ్గరుండి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూస్తూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాడం లోనూ తనది ప్రత్యేక చోరవ. ప్రతి సంవత్సరం పాఠశాలలో బడిబాట, పాఠనోత్సవం లాంటి కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పడానికి తల్లిదండ్రులకు సూచనలు చేస్తూ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో తన వంతు కృషి చేస్తూ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారు. 2009 సంవత్సరంలో కలెక్టర్ ఉషారాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకునీ 2017-2018 2021-2022 సంవత్సరాలలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఉపాధ్యాయుడు.ఉపాధ్యాయ వృత్తి తో పాటు సామాజిక సేవలోనూ నేను సైతం అంటూ హరితహారం మొక్కల ను నాటిస్తూ పర్యావరణం ప్రాముఖ్యతను అందరికీ అర్థమయ్యేలా వివరిస్తూ సమీప పాఠశాలలలో విద్యార్థులతో మొక్కలను నాటిస్తూ పర్యావరణ పరిరక్షణకై పాటుపడే స్వభావి. ఉచిత రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేయడంలోనూ, ఎవరికైనా రక్తం అవసరమైన అత్యవసర పరిస్థితులలో రక్తం దానం చేసిన వారి ప్రాణాలను కాపాడడంలో తనకు తానే సాటి. మండల కేంద్రంలో ప్రతి ఒకరితో చనువుగా ఉంటూ ప్రతి కుటుంబంలోనూ ఒక సభ్యునిగా కలిసిపోతూ సహ ఉద్యోగులతో పాటు మండలంలోని అధికారులతో వారి వారి వృత్తులలో తోడ్పడు అందించడంలోనూ ఎప్పుడూ ముందంజలో ఉండే ఘనశాలి. ఇలా నిస్వార్ధంగా ఉపాధ్యాయ రంగంలో నిస్వార్ధంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుపై తప్పిస్తూ అలుపెరగని పోరాటం చేస్తున్న ఉపాధ్యాయుని సేవలను ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి



**బూర్గంపహాడ్, ఆగస్టు 17 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవో మహేష్ అధ్యక్షతన గృహ లక్ష్మీ పథకం లబ్దిదారుల ఎంపిక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా బూర్గంపహాడ్ తహ శీల్దార్ కే రాజారావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపికలు పారదర్శకంగా ఉండాలని సూచించారు. రాజకీయాలకు కులమతాలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటి తలుపు తట్టి లబ్దిదారుల తో వివరాల సేకరణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు ఈ ప్రక్రియ లో అవక తవకలు జరిగితే సంబంధిత వారి పై కఠిన చర్యలు తీసుఉంటామని హెచ్చరించారు.ప్రభుత్వం నిర్దేశించిన మేరకు త్వరగ పూర్తి చేయాలని అన్నారు. లబ్దిదారుల ధరఖాస్తు లలో ఎమైన అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా స్టేట్మెంట్ తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో మండల ఆర్ఐ లు జూనియర్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ ' తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ప్రారంభం

### ఏజిఎం(పర్సనల్) కే శ్రీనివాస రావు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 17 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారి ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 22వ తేదీ వరకు నిర్వహించే ఆరు రోజుల తృతీయ సోపాన్ క్యాంప్ ను గురువారం సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ కమిషనర్ కే.శ్రీనివాస రావు హాజరై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో విద్యార్థులను చిన్నతనం నుండే దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం, నాయకత్వ లక్షణాలు మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందని, అందుకే యువత ను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ శిక్షణ క్యాంప్ నందు నేర్చుకున్న అంశాలపై పట్టు సాధించి గవర్నర్ మరియు రాష్ట్రపతి అవార్డులను గెలుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ కమిషనర్ కే.శ్రీనివాస రావు గారితో పాటు సింగరేణి ఎయిడెడ్ పాఠశాల ఇల్లందు, శారదా విద్యాలయం, త్రివేణి స్కూల్, మాస్టర్ ఈకే విద్యాలయం స్కౌట్స్ స్టూడెంట్స్, వారి స్కౌట్ మాస్టర్స్, రోవర్ స్కౌట్ లీడర్స్ రోవర్సు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమావేశాలు



**బూర్గంపహాడ్, ఆగస్టు 17 (మనం న్యూస్):** రానున్నసార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపేలక్ష్యంగా. మండలస్థాయిలో యూత్ కాంగ్రెస్ బలోపేతమే కాంక్షగా ఉప్పసాక పంచాయతీలో ఆత్మీయ సమ్మే ళనాలు నిర్వహించారు. సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. స్థానిక యువజన కాంగ్రెస్ సైనికులతో కలిసి యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నిమ్మల హరీష్ యాదవ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

## ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన స్థానికులు



**బూర్గంపహాడ్, ఆగస్టు 17 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల ఎస్ఐ రాజ్ కుమార్ ని టిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల నాయకులు మేకల సతీష్, సారాపాక బిఆర్ఎస్ పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు బూర్గంపహాడ్ మండల మనం దినపత్రిక రిపోర్టర్ గోనెల సతీష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ఐకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు.

## యూనియన్ నాయకుడు కొమరయ్య కుమారుడు గోపి మృతి

### – నివాళులర్పించిన కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 17 (మనం ప్రతినిధి):** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మనుబోతుల కొమరయ్య (యూనియన్ కొమరయ్య) కుమారుడు మనుబోతుల గోవర్ధన్ (గోపి) (58) అనారోగ్యంతో గురువారం సింగరేణి కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రిలో మృతిచెందారు. మృతుడు గోపికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. మృతివార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ గోపి అకాల మృతి బాధాకరమని అన్నారు. కొత్తగూడెం ప్రాంతంతోపాటు, కొల్లబెల్ట్ ప్రాంతాల్లో సిపిఐ, ఏఐటీయూసీ విస్తరణకు కృషి చేసిన కొమరయ్య అడుగుజాడల్లో అయన కుటుంబం కూడా నడుచుకొంటూ ప్రజాసేవకు అంకితమయ్యారని అన్నారు.

## క్షుద్ర పూజల కలకలం

**సత్తుపల్లి, ఆగస్టు 17(మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం సదాశివుని పాలెం గ్రామ శివారులో క్షుద్ర పూజల కలకలం రేపుతోంది. అమావాస్య వచ్చిందంటే సదా శివుని పాలెం, భీమవరం, తుంబూరు, దుద్దేపూడి గ్రామాల సరిహద్దుల్లో అర్థ రాత్రి క్షుద్ర పూజలు చేసి పూజ సామగ్రి రోడ్డు కూడలిలో వదిలి వెళ్తున్నారు. బుదవారం రాత్రి అమావాస్య కావడంతో గుర్తు తెలియని వ్యక్తులు సదా శివుని పాలెం గ్రామ శివారులో ఏవో పూజలు చేసిన ఆనవాళ్లతో పసుపు కుంకుమ లతో కూడిన అన్నం, కోడి గుడ్లు, మిరపకాయలు, నిమ్మకాయలతో ముగ్గులు వేసి భయంకరంగా దర్శనమిస్తున్నాయి. దీంతో రాత్రులు అటుగా పొలం పనులు కు వెళ్ళే రైతులు భయాందోళనకు గురవుతున్నారు. క్షుద్ర పూజలు...మంత్రాలు...తంత్రాలు లేవని తెలిసినా, మూఢ నమ్మకాలు అని తెలిసినప్పటికీ అర్ధ రాత్రుళ్ళు ప్రధాన రహదారుల పై ముగ్గులు వేసి ఉండటంతో కొందరు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

# ఉద్యోగం ఒకచోట... నివాసం మరోచోట..?



- స్కూల్లకు పంతులు డుమ్మా
- ఉద్యోగానికి రాకుండా వారిలో వారికే సహకారం
- ఆరు బయట పిల్లలు
- ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఏమిటి పరిస్థితి అని ప్రశ్నిస్తున్న స్థానికులు
- అధికారులు చర్యలు తీసుకునేనా..?



**కరకగూడెం, ఆగస్టు 17(మనం న్యూస్):** మండలంలోని రేగళ్ల గ్రామపంచాయతీ పరిధిలోగల పడిగాపురం,మర్రిమొదలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పంతులు విద్యాశాఖ అధికారికి ఎటువంటి సమాచారం లేకుండా, అనుమతి లేకుండా డుమ్మా కొడుతున్నారని ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. స్థానిక పిల్లల తల్లిదండ్రులు అయితే ఈ పంతులు సమయపాలన పాటించరాని మండిపడుతున్న పట్టించుకోకుండా వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.మా పిల్లలకు చదువు రావడం లేదని, మా జీవితాలలా కాకుండా మా పిల్లలైన బంగారు భవిష్యత్తు పొందా లని పాఠశాలలకు పంపిస్తున్నప్పటికి సరైన చదువు అందడం లేదని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ఓపెన్ చేసి, మూడు నెలలు గడుస్తున్నా పలువురు పంతుల్లు నిర్లక్ష్యం వీడడం లేదని విమర్శలు ఉన్నాయి. గురువారం రేగళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పడిగాపురం,మర్రిమొదలు పాఠశాలను పరిశీలించగా విస్తుపోయే నిజాలు దర్శనమిచ్చాయి. మారుమూల గ్రామలు కావడం విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయమే వ్యవసాయ పనులకు వెళ్లాడంతో పిల్లలకు పాఠశాలకు వెళ్లితే అక్కడ సమయానికి రాని పంతుల్లు, మరి కొందరు అయితే కనీసం ఉన్నతాధి కారులకు సమాచారం ఇవ్వకుండా డొమ్మా కొడుతున్నారు. గాడి తప్పుతున్నా








ఉపాధ్యాయులతో ఆరుబయల దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇలా బడికి వెళ్లిన పిల్లలు ఆరుబయట తిరిగితే ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యుత చదువుకున్ని విద్యార్థులకు విద్యా,బుద్ధులు చెప్పాల్సిన పంతుల్లే సమయపాలన పాటించకుండా దుమ్మాల కొడుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి నిబంధనలు తుంగలో తొక్కుతున్నా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.?

**ఎంఇఓ వీరస్వామి వివరణ :**

ఎప్పుడైనా ఉపాధ్యాయుడు సెలవు తీసుకోవాల్సి వస్తే సంబంధిత క్లస్టర్ హెడ్మాస్టర్ దగ్గర అనుమతి తీసుకోవాలి. అప్పుడు క్లస్టర్ ఉపాధ్యాయుడు ఆ పాఠశాల కు దగ్గరలో ఉన్న ఉపాధ్యాయుడుని పంపించవలసి ఉంటుంది. క్లస్టర్ ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోతే సెలవు వర్తించదన్నారు. విధులను సక్రమంగా నిర్వహించని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

**చర్యలు తీసుకోవాలి.- పాఠశాల చైర్మన్ కొమరం స్వామి**

స్థానికంగా ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులు ఒకరోజు వస్తే ఒక రోజు రావడం లేదు. ఇలా అయితే మా పిల్లల భవిష్యత్తు ఏం కావాలి. ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి.

## పర్వతారోహునికి లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం వారి ఆర్థిక చేయూత



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 17 (మనం ప్రతినిధి):** పర్వతా రోహునికి లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం వారు గురువారం ఆర్థిక చేయూతనందించారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వి ఎం బంజర కి చెందిన పర్వతావరోహుడు బర్మావత్ మోతి కుమార్ ఈ నెల 19వ తారీకున రష్యాలోని ఎల్ బ్రూస్ పర్వతాన్ని అధిరోహించటానికి వెళుతున్న క్రమంలో విమాన ప్రయాణ ఖర్చుల నిమిత్తం సుమారు మూడున్నర లక్షల రూపాయలు ఖర్చవుతున్నందున, మోతి కుమార్ తల్లిదండ్రులు సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ అయినటువంటి లయన్ సంగం వెంకట పుల్లయ్యను సంప్రదించగా, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం సభ్యుల సహకారంతో 30 వేల రూపాయలు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ నుండి 5 వేల రూపాయలు మొత్తం 35 వేల రూపాయలు లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఈ డిస్ట్రిక్ట్ లయన్ సిహెచ్ వి శివ ప్రసాద్ గవర్నర్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా, మిలియన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ గుత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోతి కుమార్ కు అందించారు. ఈ సందర్భంగా వక్తలు ఎల్బ్రూస్ పర్వతాన్ని మోతి కుమార్ విజయవంతంగా అధిరోహించి భారత దేశానికి ,మన రాష్ట్రానికి, మన జిల్లాకి ఎన్నో పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గబ్బెట రాజయ్య,జోన్ చైర్మెన్ క్లబ్ సెక్రటరీ, ట్రెజరర్ బానోత్ సక్రు, మూడు బాలు, సాతులూరి సత్యనారాయణ, రాయల శాంతయ్య, జేబీ మోహన్, కందుల నవీన్, పల్లపు వెంకటేశ్వర్లు, పితాని సత్యనారాయణ, మండల రాజేశ్వరరావు, బొక్క శ్రీనివాస్, బిట్టి గోవర్ధన్, మాచర్ల విజయలక్ష్మి, గుత్తుల విజయలక్ష్మి, రేడియో నాగలక్ష్మి, ధోతి బాబురావు, గ్రంధి రమేష్ ,నమిల్ల నరేష్ లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ

– నెల జీతం నిలుపుదల

**ఏన్కూరు, ఆగస్టు 17(మనం న్యూస్):** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ ఆదేశాల మేరకు ఎంఈఓ దుగ్గిరాల జయరాజు గురువారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మండల పరిధిలోని నాచారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు, మ్యాథ్స్ సబ్జెక్టులు బోధిస్తున్న ఉపాధ్యాయులు హరి, కృష్ణమూర్తి లకు ఎంఈఓ నోటీసులను అందజేశారు. ఈ మేరకు తెలుగు టీచర్ హరికు నెల జీతం నిలిపేయాలని డీఈవో ఆదేశాలు జారీ చేశారు. బుధవారం మండలంలో వివిధ పాఠశాలలను పరిశీలించిన డీఈవో, మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమీక్ష సమావేశం నిర్వహించి, ఉపాధ్యాయుల పనితీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా, సమయపాలన పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని డీఈఓ హెచ్చరించారు.

## సీఎంపిఎఫ్ పాసుపుస్తకాలు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 17 (మనంప్రతినిధి) :** గడచిన ఆర్థిక సంవత్సరాలు 2020-21 మరియు 2021-22 కి సంబందించిన కాంట్రాక్ట్ కార్మికుల యొక్క బొగ్గు గని భవిష్యనిధి పాసు పుస్తకములను జనరల్ మేనేజర్ (సివిల్) ఆదేశానుసారం డి.వై.జియం. (సివిల్) పి. రాజశేఖర్, మరియు డి.వై.యస్ఇ.(సివిల్) ఎ.రవి కుమార్ ఆద్వర్యంలో కొత్తగూడెం కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల సూపర్ వైజర్లకు గురువారం అందించారు. ఈ సందర్భంగా డి.వై.జియం. (సివిల్) రాజశేఖర్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులందరూ రక్షణ సూత్రాలను పాటిస్తూ ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా సక్రమంగా డ్యూటీ చేసుకోవాలని, వారి మీదే వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, డ్యూటీలు సక్రమంగా చేస్తే వచ్చే జీతాన్ని బట్టి సి.యం.పి.ఎఫ్ రికవరీ ఉంటుందని, అది వారి భవిష్యత్ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా సందేశమిచ్చారు. ఈ కార్యక్రమములో జే.ఇ.(సివిల్) కరుణాకర్ రెడ్డి, రమణ మూర్తి, ఎ.వి.రమేష్, యం.యస్.ఆర్.మూర్తి, ఇతర సిబ్బంది మరియు కాంట్రాక్ట్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**మధిర, ఆగస్ట్ 17(మనం న్యూస్ ):** మధిర మేజర్ రైతు సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా రైతు సహకార సంఘం అధ్యక్షులు బిక్కీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రైతుల పక్షపాతి రైతు శ్రేయోభిలాషి అయినటువంటి ముఖ్యమంత్రి కి మనమందరం కూడా రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్...

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 17 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు, రైతులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని,రైతులకు రుణమాఫీ చేసి రైతులలో భరోసాని నింపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రైతుల కోసమే ఆలోచిస్తుందన్నారు. అనంతరం మండల పరిధిలో గల పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో 30 లక్షలు సిసి రోడ్లకు గాను, పెంట్లం గ్రామపంచాయతీలో 15 లక్షలు సీసీ రోడ్లు గాను, తొట్టి పంపు గ్రామపంచాయతీలో 15 లక్షలు సీసీ రోడ్లు గాను, మండల కేంద్రంలో అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీలో 30 లక్షలు సీసీ రోడ్లో గాను నిధులు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సున్నం లలిత, వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు,పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు, దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో అన్నపూర్ణ,జంగల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

## డిసిసిబి డైరెక్టర్ బోబోలు

## కల్లూరు సొసైటీలో రైతు రుణమాఫీ పట్ల హర్షం



**కల్లూరు, ఆగస్టు17(మనం న్యూస్) :** రైతు ఋణ మాఫీ ప్రకటించిన సీఎం కేసీఆర్ స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైతుల ఖాతాల్లో రైతు ఋణ మాఫీ నగదు జమ చేయడం పట్ల కల్లూరు సొసైటీ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు హర్షం ప్రకటించారు.కల్లూరు సొసైటీ పరిధిలోని 256 మంది సభ్యులకు రూ,, 74, 00,722 /- (డెబ్బై నాలుగు లక్షల ఏడు వందల ఇరవై రెండు రూపాయలు) రైతుల ఖాతాల్లో జమ కావడం జరిగిందని అన్నారు.మరికొంత మంది సొసైటీ సభ్యులకు నగదు జమ కావలసి ఉన్నదని త్వరలోనే అవుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా కల్లూరు సొసైటీ ఛైర్మెన్, డిసిసిబి డైరెక్టర్ బోబొలు లక్ష్మణరావు మాట్లాడుతూ రైతు బాందవుడు, రైతుపక్షపాతి సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం గంటల వ్యవదిలోనే రైతుల ఖాతాల్లో ఋణ మాఫీ నగదు జమ చేసి చూపించారని, రైతులను ఆదుకోవడంలో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శమని కొనియాడారు. రైతుల పక్షాన నిరంతరం పోరాడుతూ, రైతులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి, సంబంధిత శాఖ మంత్రివర్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.కల్లూరు సొసైటీ డైరెక్టర్లు, రైతులు, బిఆర్ఎస్ మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# యంజెఫ్ జాతీయ మహాసభను జయప్రదం చేయండి

## యంజెఫ్ జిల్లా కన్వీనర్ తడికమళ్ళ దేవ



**సత్తుపల్లి, ఆగస్టు 17 (మనం న్యూస్) :** ఈ నెల 19న హైదరాబాద్ లో జరిగే మాదిగ జర్నలిస్టు ఫోరయ్ (యంజెఫ్) జాతీయ మహాసభను విజయవంతం చేయాలని యం జె ఎఫ్ జిల్లా కన్వీనర్ తడికమళ్ళ దేవ పిలుపునిచ్చారు. గురువారం సత్తుపల్లి పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ ప్రణాళిక రూపొందించానున్నట్లు హైదరాబాదులో జరిగే మాదిగ జర్నలిస్టులో ( యం జె ఎఫ్) ఈ మహాసభకు అన్ని రాష్ట్రాల్లో కు చెందిన మాదిగ జర్నలిస్టులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తో పాటు మరికొంతమంది ప్రముఖులు హాజరకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంజెఫ్ సభ్యులు, ఇనపనూరి శ్రీనివాసరావు, బోల్లెపోగు సురేష్ ,తడికమళ్ళ అప్పారావు, సింగపోగు శివకృష్ణ, కోట అశోక్ రాజా, జిల్లెపల్లి విష్ణు, నల్లంటి మోహన్, గోల్ల మూడి కృష్ణ, ఇనపనూరి రామ్ కి, లంకా రాజేష్, కొత్తపల్లి సుధాకర్ రావు,అలవాల శ్రీనివాసరావు, కోలికపోగు సాయి,తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన యుద్ధానికి మూలం స్వేరోస్

## ఆక్సపోర్డ్ డిక్షనరీలో స్వేరోస్ కు చోటు

## డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆలోచనలతో పుట్టిందే స్వేరోస్

**కల్లూరు, ఆగస్టు 17( మనం న్యూస్):** మార్పు ఏదైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని కోట్లాది మందిని తాకిన స్వేరోయిజం నిరూపించింది.భారత ఉపఖండం నుంచి ఖండంతరాలకు వ్యాప్తి చెందికుల, మతం,ప్రాంతాల వంటి సరిహద్దులను దాటి ఆకాశమే హద్దుగా వెనుతిరగని సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసిన నూతన విప్లవం స్వేరోస్.అక్షరం,ఆరోగ్యం,ఆర్థిక పరమైన సంబంధాలతో పాటు మానవ సంబంధాలను మెరుగుపరిచే లక్ష్యంతో 11 ఏండ్ల క్రితం తెలుగు నేలపై పురుడుపోసుకున్న మహా విప్లవం స్వేరోస్. ఈనాడు అంతర్జాతీయ స్థాయిలో ఆక్సఫర్డ్ లో చోటు దక్కటం గర్వించదగ్గ విషయం. ఏ సమాజం నుంచి నువ్వు వచ్చావో, ఏ సమాజమైతే నీ ఉన్నతికీ, ఎదుగుదలకు కారణమైందో ఆ సమాజం రుణతీర్చుకోవాల్సిన కనీస బాధ్యత నీ పైన ఉన్నదని అనుక్షణం గుర్తు చేస్తూ గో బ్యాక్ టు ధ సొసైటీ నినాదంతో తాను బాగుపడటమే కాదు తోటి సమాజాన్ని కూడా తనతో పాటుగా అభివృద్ధిపథంలో నడిపించడం స్వేరోస్ కర్తవ్యమని గుర్తు చేస్తూ, అక్షరమే ఆయుధంగా జ్ఞానయుద్ధం చేయాలని సూచిస్తుంది. స్వేరోస్ ప్రభావం ప్రపంచ దేశాలకు తన సందేశాన్ని అందిస్తుంది.దాదాపు పన్నేండేళ్ల క్రితం తెలంగాణ రాష్ట్రసాధన కోసం తెలంగాణ ప్రజలు ఉద్యమబాట పట్టిన కాలం. ఉద్యమానికి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రబిందువుగా విద్యార్థులు మడమతిప్పని ఉద్యమానికి రాష్ట ప్రభుత్వమే కాదు, కేంద్రంప్రభుత్వం సైతం ఆందోళనకు గురవుతున్న తరుణం.ఆ సమయంలో ఓయూలో శాంతిభద్రతలు పర్యవేక్షించేందుకు అప్పటి ఐజీగా పని చేస్తున్న డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. విద్యార్థులు పగలంతా ఉద్యమాల్లో పాల్గొని, రాత్రి వేళల్లో పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యేవారు. ఆ సమయంలో విద్యార్థులు ప్రత్యేక అధికారిగా ఉన్న ప్రవీణ్కుమార్ను పోటీ పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలో సలహాలు,సూచనలు అడిగేవారు. విద్యార్థుల ఆసక్తిని గమనించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తాను కూడా ఉన్నత విద్యను అభ్యసించాలని సంకల్పించారు. అనుకున్నదే తడవుగా విధులకు సెలవు పెట్టి, ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో మాస్టర్స్ సీటు సాధించారు. అక్కడ మేధావులు, చరిత్రకారులను ఎందరనో కలిశారు. వారితో పలు అంశాలపై చర్చించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనకు ఈస్థాయిని అందించిన సమాజానికి ఏదోఒకటి చేయాలని నిర్ణయించుకున్నారు. మాస్టర్ డిగ్రీతో రాష్ట్రానికి తిరిగొచ్చిన ప్రవీణ్.. అప్పటి ప్రభుత్వానికి తన మనసులోని మాటను తెలియపరిచారు. తాను ఏ సమాజం నుంచి వచ్చానో ఆ సమాజానికి సేవ చేయాలని ఉందని చెప్పటంతో సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీకి కార్యదర్శిగా 2012లో నియమించబడ్డారు. బాధ్యతలు తీసుకున్న మరుక్షణమే సొసైటీకి చెందిన అన్ని విద్యాసంస్థలను అవగతం చేసుకోవడానికి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అప్పటికే గురుకుల విద్యాలయాల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు వివిధ సంఘాల పేరుతో ఆయా జిల్లాలలో సమావేశాలు నిర్వహించుకునేవారు. గురుకులాల అభివృద్ధిలో పూర్వవిద్యార్థులను,ప్రస్తుత విద్యార్థులను, తల్లిదండ్రులను ఒకే తాటిపైకి తెచ్చి.. 'పే బ్యాక్ టు ద సొసైటీ' పై అవగాహన కల్పించారు. ప్రస్తుత, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులతో జరిపిన మేధోమథనం అనంతరం ఆగస్టు 5, 2012న 'స్వేరోస్'కు అంకురార్పణ జరిగింది.స్వేరోస్ స్థాపించిన తొలినాళ్లలోనే గురుకులాల్లో చదివే పూర్ణ మాలావత్, ఆనంద్ లు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి స్వేరోయిజం రుచిని ప్రపంచానికి పరిచయం చేశారు.గురుకులాల నుంచి మొదలైనస్వేరోస్ గురుకులాలకే పరిమితం కాకుండా ఊరూరా తన సత్తాను చవిచూపించింది. విద్య ,ఆరోగ్యానికీ అత్యంత ప్రాధన్యమిస్తుంది. గ్రామాల్లో అంబేద్కర్ విజ్ఞానకేంద్రాలు, స్వేరోస్ సర్కిళ్లు ఏర్పాటు చేసి పిల్లలు, యువతకు చదువులు చెప్పించడం, ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా శిక్షణ ఇవ్వడం నిరంతర ప్రక్రియగా పెట్టుకుంది. 'కల్లు దుకాణాలు వదిలి కంప్యూటర్లు పట్టాలి. బీరు బాటిళ్లు వదిలి బుక్కులు పట్టాలి. లిక్కరు షాపులు వదిలి లైబ్రరీలు చేరాలి. చెప్పులు కుట్టిన చేతులు, డప్పులు కొట్టిన చేతులు డాలర్లు సంపాదించాలని నినాదమిస్తూ అణుబాంబులా జ్ఞానాన్ని వెదజల్లింది. స్వేరో శకానికి బాటలు వేసింది. మహనీయుల చరిత్రలను తెలుసుకునేందుకు మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు (కాన్షీరాం జయంతి, పూలే జయంతి, అంబేద్కర్ జయంతి) భీం దీక్షలు చేపట్టడం,బహుజన వర్గాలను అక్షరయోధులుగా, ఆత్మగౌరవ సైనికులుగా తీర్చిదిద్దటమే స్వేరోయిజం. స్వేరోస్ 10 మూల సూత్రాలను రూపొందించి, తనదైన మార్క్ ను ప్రజల్లోకి తీసుకెళ్లింది.అటువంటి స్వేరోస్ ఆక్సఫర్డ్ లో చోటు సంపాదించడంపై స్వేరోస్ దాని అనుబంధ సంఘాలు ఆనందం వ్యక్తం చేశాయి. ఏది ఏమైనా తెలుగోడి సత్తా ప్రపంచానికి తెలియజేసిన స్వేరోయిజాని అభినందించక తప్పదని అంటున్నారు.

# కందుకూరు గ్రామంలో 60 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం

## మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే సండ్రకు అందచేసిన ఎంపీ బండి పార్థసారథి రెడ్డి



**సత్తుపల్లి, ఆగస్టు 17(మనం న్యూస్) :** రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం నిధుల కింద వారి ఎంపీ-లాడ్స్ నుండి 60 లక్షల రూపాయలను వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో అభివృద్ధి పనుల మంజూరుకు పలు సి .సి రోడ్ల నిర్మాణాలకు కేటాయించారు. ఈ మేర కు మంజూరు చేసిన పత్రాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కి హైదరాబాద్ నందు వారి కార్యాలయంలో అందజేసారు. నియోజకవర్గ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి తోడ్పాటుకు కృషి చేస్తూ వారి ఎంపీ-లాడ్స్ నుండి 60 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి కి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. 60 లక్షల ఎంపీ-లాడ్స్ నిధులతో కందుకూరు గ్రామంలో నాయుడు సృజన రావు ఇంటి వద్ద నుండి పోలారపు జోగయ్య ఇంటి వరకు, ప్రొద్దుటూరు చామంతి ఇంటి వద్ద నుండి విసంపల్లి దుర్గ ఇంటి వరకు, రామాల కొండయ్య ఇంటి వద్ద నుండి చర్చి వరకు, పద్మావతి ఇంటి వద్ద నుండి మాటూరి రామారావు ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి బింగి వెంకటేశ్వరావు ఇంటి వరకు, బండి రమేష్ బాబు ఇంటి వద్ద నుండి దేసిరెడ్డి రామిరెడ్డి ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్ నుండి పంతంగి రామకృష్ణ ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్ నుండి వెదుళ్ళ రమేష్ ఇంటి వరకు, ఇమామ్ సాహెబ్ ఇంటి వద్ద నుండి సామియల్ల ఇంటి వద్ద వరకు, బూరుగు ప్రేమనందం ఇంటి వద్ద నుండి నీలం జయరాజు ఇంటి వరకు సిసి రోడ్లు నిర్మించనున్నట్లు సండ్ర తెలిపారు.

## నిరుపేదలకు అభయ హస్తం.. కాంగ్రెస్ హస్తం

### ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ మోహన్

**తిరుమలాయపాలెం, ఆగస్టు 17 (మనం న్యూస్) :** దేశంలో నిరుపేదలకు అభయ హస్తం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి సమానంగా ప్రభుత్వ ఫలాలు అందించిందని ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు మోహన్ అన్నారు. టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం అనే గోడపత్రికలను మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో ప్రజల ను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంకో మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందించేందుకు కాంగ్రెస్ మేనిఫెస్టోను పోస్టల్ రూపంలో రూపొందించి ప్రజలకు వివరించేందుకు రాయల నాగేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పొట్ల కిరణ్ భాజా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### – గృహలక్ష్మి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

### – తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంపీపీ ఆరేం వరలక్ష్మి

**ఏన్కూరు, ఆగస్టు 17(మనం న్యూస్):** సామాన్యుల మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మండల ఎంపీపీ ఆరేం వరలక్ష్మి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. కూడు, గూడువంటి కనీస సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గృహలక్ష్మి పథకం ద్వారా పేదలకు రూ.3 లక్షలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకానికి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే, స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా, వారి మెప్పుకోసం వారు సూచించిన వారికి కాకుండా న్యాయంగా, అసలైన నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేసి వారి గూడును నిలబెట్టాలన్నారు. గృహలక్ష్మి పథకానికి వచ్చిన భారీ స్పందనతో 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో గూడుకు నోచుకోని నిరుపేదలు ఎంతమంది ఉన్నారో అర్థం అవుతుందన్నారు. గృహలక్ష్మి కూడా మిగతా పథకాల లాగే మధ్యలోనే ఆగిపోతుందని ఎద్దేవా చేశారు. 7 ఏళ్లగా కొత్త రేషన్ కార్డుల కోసం సామాన్యులు, 3 ఏళ్లగా వృద్ధాప్య పింఛన్ల కోసం వృద్ధులు ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## రుణమాఫీని నేరుగా రైతు ఖాతాలోనే జమ చేయాలి : సిపిఎం

**నేలకొండపల్లి, ఆగస్టు 17(మనం న్యూస్) :** రైతు రుణమాఫీ డబ్బులను బ్యాంకులు నేరుగా రైతు ఖాతాలోనే జమ చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గత జూన్ జూలై మాసాలలో రైతులు తమ పంట రుణాలను తిరిగి రెన్యువల్ చేసుకున్నారని కొత్తగా రెన్యువల్ చేసుకున్న రుణాల పేరుతో బ్యాంకులు ప్రభుత్వం రైతులకు అందించిన మాఫీ డబ్బులను జమ చేసుకోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మంగ్రాజుపల్లి సొసైటీలో చింతల చంద్రం అనే రైతుకి రూ. 53000 లు రుణమాఫీ వచ్చిందని, గత జూన్ నెలలో తన అప్పును బ్యాంకులో రెన్యువల్ చేసుకుని కొత్త రుణంగా మరో పదకొండు వేలకు పెంచి 64000 రూపాయలు తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ మాఫీ చేసిన 53000 రూపాయలు పోను మిగతా డబ్బు చెల్లించాలని, డబ్బు చెల్లించకపోతే రుణం పెంచటానికి సరిపడా భూమి చూపించాలని, బ్యాంకు సీఈవో అంటున్నారని వాపోయాడు. అదే గ్రామానికి చెందిన బొంత దుర్గయ్య, లక్ష్మి వంటి అనేకమంది రైతులకు బాకీలు జమ చేసుకొని తిరిగి మళ్ళీ రుణమిస్తామని చెప్పడం బ్యాంకులు చేస్తున్న దోపిడీకి మరో రూపమని విమర్శించారు. రైతులు తమ పంటలు వచ్చిన తర్వాత మాత్రమే అప్పులు చెల్లిస్తారని, రుణమాఫీ జమవల్ల వడ్డీకి వడ్డీ చెల్లించాల్సి వస్తుందన్నారు. అప్పు జమలు ఆపకపోతే రైతులను పెద్ద ఎత్తున సమీకరించి బ్యాంకుల ఎదుట ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.



## బిఆర్ఎస్‌లో 70 కుటుంబాలు చేరిక

### అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీగా చేరికలు

### ఇల్లందు ఎంఎల్ఏ హరిప్రియ నాయక్

**ఇల్లందు, ఆగస్టు 17 (మనం న్యూస్):** ఇల్లందు మండలం పోలవరం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ నుండి 70 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. 70 కుటుంబాల సభ్యుల్ని ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కండువాకప్పిపార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ పోలారంలోని న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీగా పార్టీలో చేరారు అని వారు తెలిపారు. పోలారం గ్రామానికి సిసి రోడ్లను వేసి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మండల కేంద్రం నుండి పోలారానికి నేడు ప్రయాణ, రవాణా కష్టాలు లేకుండా రోడ్లు వేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో నేడు గ్రామీణ రహదారులకు మోక్షం కలిగిందన్నారు. ఈ గ్రామంలో 2 కోట్ల 20 లక్షల వ్యయంతో సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు.ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో రకరకాల వేషాలు వేసుకొని గ్రామాలలోకి ఇప్పుడు వస్తారు. వివిధ పార్టీల నాయకులు కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో చిచ్చులు పెట్టడానికి కులాల పేర్లతో మతాల పేర్లతో వస్తారు... వారికి అభివృద్ధి మా కులం సంక్షేమమే మా మతం అని వారికి తిప్పుకొట్టే విధంగా సమాధానం చెప్పాలి అన్నారు...మరొక్కసారి సీఎం కేసీఆర్ గారిని ఆశీర్వదించాలని కోరారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం రమేష్, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, సొసైటీ డైరెక్టర్ లస్కర్, మండల కో ఆప్షన్ గాజి, మండల ఉపాధ్యక్షురాలు మాలోత్ కవిత, మండల నాయకులు మల్సూర్,డేరంగుల పోశం, నీలం రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు రంగన్న, రాజేష్, రాజశేఖర్, సుధాకర్, నాగేశ్వరరావు, బాలు, నాగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు



## కోలిండియా ఉత్తర్వులను సింగరేణిలో అమలు చేయాలి

### అగస్టు నెల వేతనాలతో 11వ వేతన బకాయిలు చెల్లించాలి

### గనుల పై ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేసిన ఏఐటీయూసీ

**ఇల్లందు, ఆగస్టు 17 (మనం న్యూస్):** ఇల్లందు ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం గనులపై ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ఏఐటీసీ నాయకులు మాట్లాడుతూ వేజ్ బోర్డు 23 నెలల ఎరియర్స్ ఆగస్ట్ నెల వేతనాలతో సెప్టెంబర్ 3 న చెల్లించాలని ఇల్లందు ఏరియా జెకె ఓసి, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, వర్క్ షాప్, సిహె చ్ పి, కెటిసి గనుల పై ధర్నాలు చేసి సంబంధిత అధికారులకు మెమొరాండం ఇవ్వడం జరిగింది వివిధ గనుల పై జరిగిన ధర్నా లలో ముఖ్య అతిథులుగా బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ లు పాల్గొన్నారు. కోల్ ఇండియా లో ఒప్పందం జరిగి సర్కులర్ వచ్చినా సింగరేణి యాజమాన్యం లో కూడా ఉలుకు పలుకు లేదు గుర్తింపు సంఘం నోరు మెదపడం లేదు ఎప్పుడు ఏ ఐ టీ యూ సీ. జాతీయ సంఘాలను విమర్శించే గుర్తింపు సంఘం ఈ సారి మంచి వేజ్ బోర్డు ఒప్పందం జరిగి సర్కులర్ వచ్చింది అదే విధంగా ఎరియార్స్ చెల్లించాలని సర్కులర్ వచ్చినది ఇప్పుడు ఏమి చేయాలో అర్థం కాని గుర్తింపు సంఘం నోరు మెదపడం లేదు గతంలో ఏ ఐ టీ యూ సీ. జాతీయ సంఘాలను కోల్ ఇండియా లో మాట్లాడకుండ సింగరేణి లో అడుగు చున్నరని ప్రచారం చేసేది ఇప్పుడు ఆ అవకాశం లేదు కాబట్టి పారిశ్రామిక సంబంధాలు చక్కగా వుండాలంటే యాజమాన్యం వెంటనే ఏరియర్స్ చెల్లించాలి లాభాల్లో వున్న సింగరేణి కి యాజమాన్యం ప్రకటించడానికి యేం అడ్డువున్నది ఇప్పటికైనా కార్మికుల అనుమానాన్ని తొలగించే విధంగా వెంటనే ప్రకటన చేయాలని వేతన బకాయిల ఉత్తర్వులు జారీచేయాలని వారు డిమాండ్ చెశారు ఈ కార్యక్రమంలో బ్రాంచి సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఫిట్ కార్యదర్శులు సంజీవ్ చారి, నూనె శ్రీనివాస్, భుషనమ్, అనిత, సహాయ కార్యదర్శులు బొల్లేద్దుల శ్రీనివాస్, జక్కుల శ్రీనివాస్, పైడిరాజు, ప్రసాద్ రెడ్డి, ధర్మయ్య,శ్రీనివాస్ రెడ్డి, తిరుమల రావు,దాట్ల వేంకటేశ్వర్లు, తిరుపతి, వాసం వేంకటేశ్వర్లు, బాలకిషన్,తదితరులు పాల్గొన్నారు...



## ఈఎంఆర్ఐ సంస్థ లో ఉద్యోగ అవకాశాలు

### ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్

**ఆళ్లపల్లి, ఆగస్టు 17 (మనం న్యూస్):** జిల్లాల వ్యాప్తంగా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి) ఉద్యోగానికి ఆసక్తి కలిగిన అభ్యర్థులకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం 108 ఎంసిహెచ్ హాస్పిటల్ నందు ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి జిల్లాల 108 వాహనాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ (ఈఎంటి) ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ 20 పోస్టులకు ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు , ఉద్యోగాలకు ఉండవలసిన అర్హతలు ఏఎన్ఎం, జీఎన్ఎం, బిఎస్సి నర్సింగ్, మరియు బీఎస్సీ లైఫ్ సైన్స్, డిఫార్మసీ, బి ఫార్మసి, కలిగి ఉండాలనితెలిపారు. ఆ క్రమంలోనే అభ్యర్థుల ఎత్తు 5 అడుగుల 4 అంగుళాలు, వయస్సు 30 సంవత్సరాలు కలిగి ఉండాలని, పనిచేసే ప్రదేశాలు ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాలోని ఈఎంటిగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఇంటర్వ్యూలు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు సందేహాలున్న నేరుగా తెలుసుకునేందుకు వివరాల కోసం ఈ క్రింది మొబైల్ నెంబర్ 9121003246 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని వారు విజ్ఞప్తి చేశారు.



# పేద ప్రజల పక్షపాతి అమరజీవి శ్రీనివాస్ రెడ్డి

**తొర్రూర్, ఆగస్టు 17 (మనం న్యూస్):** తొర్రూరులోని అమరజీవి ముద్దం శ్రీనివాస్ రెడ్డి స్తూపానికి సిపిఐ మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్, ఏఐటియుసి కార్మికులు ఘన నివాళులు అర్పించారు. బందు మహేందర్ మాట్లాడుతూ ముద్దం శ్రీనివాస్ రెడ్డి సిపిఐ పార్టీలో ఉమ్మడి జిల్లా నాయకుడిగా, పని చేస్తూ, ఏఐటియుసి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ, శ్రామిక జన సమస్యల కోసం ,అనునిత్యం పోరాడిన కార్మిక పక్షపాతి అని అన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలలో



ఏనాడు కూడా రాజీపడని కార్మిక పక్షపాతి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్మపురం ఎంపీటీసీ ముద్ద విక్రమ్ రెడ్డి, విజయ్,సిపిఐ మండల సహకార దర్శి మంగళపల్లి మల్లయ్య బికే యం యు నాయకులు గణపురం లక్ష్మణ్ ఏఐటిసి నాయకులు వీరన్న ధర్మారం ఎల్లయ్య పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**పెద్దవంగర, ఆగస్టు 17, (మనం న్యూస్):** మండలంలోని గంట్లకుంట గ్రామంలో ఇటీవల మరణించిన తేలుకుంట్ల వజ్రమ్మ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చి,,5,000 ను ఆర్థిక సహాయం గా అందించారు, ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, సీతారాం నాయక్, సైదులు, జాను, కర్ణాకర్, బుచ్చి రాములు, యాకయ్య, స్వామి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**తొర్రూర్ , ఆగస్టు 17 (మనం న్యూస్)**: తొర్రూరు: సమగ్ర శిక్ష అభియాన్ లో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెల్తూరి మల్లేశం అన్నారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ గురువారం తొర్రూరు మండల



సమగ్ర శిక్ష ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలియజేయడం జరిగింది . ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించబడి అతి తక్కువ వేతనాలు పొందుతున్న తమను రెగ్యులరైజేషన్ చేయాలని ఒకవేళ అలా కాని పక్షంలో కనీసం మినిమం టైమ్స్ స్కేల్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీలు పి కల్పన, జి రమేష్, ఏ రాధిక, జే భాస్కర్, ఐఇఆర్పి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువరైతు మృతి

## రాము తండా గ్రామంలో విషాదఛాయలు

**డోర్నకల్, ఆగస్టు 17 (మనం న్యూస్):** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం రాము తండా గ్రామ పంచాయతీ శివారు లకావత్ తండా లో చోటుచేసుకుంది.తండా కు చెందిన బానోత్ నాగు (35 ) తన





వ్యవసాయ భూమి వద్ద గాలి దుమారానికి విద్యుత్ వైర్లు క్రింది కి వేలాడుతున్నాయి. వేలాడుతున్న విద్యుత్ వైర్లను కర్ర తో పైకి నెడుతుండగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇరుగు పొరుగు రైతులు దీనిని చూసి విద్యుత్ సరఫరాను నిలిపివేపించి, పరిశీలించగా అప్పటికే నాగు మృతి చెందాడు. బంధు మిత్రుల రోదనలు మిన్నంటాయి. తండాలో విషాదఛాలనుకున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం తోనే నాగు మృతి చెందాడని, ప్రభుత్వం, అధికారులు నాగు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. నాగు కు భార్య , కుమారుడు ఉన్నారు. మృతదేహంతో తోడేళ్లగూడెం సబ్ స్టేషన్ ముందు దేహంతో మృతుని బంధువులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సబ్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం డోర్నకల్ సీఐ రాము తండా గ్రామ సర్పంచ్ నునావత్ బద్రు నాయక్,గ్రామ పెద్దలు, మృతుని బంధువులు కల్పించుకొని విద్యుత్ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని అక్కడి నుంచి పోస్టుమార్టం నిమిత్తం మహబూబాద్ ఏరియా ఆసుపత్రులకు తరలించారు

# అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఏ రెడ్యా నాయక్ శంకుస్థాపన

**డోర్నకల్, ఆగష్టు 17(మనం న్యూస్) :** ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పథకాలతో ప్రజలందరూ సంతోషం గా ఉన్నరని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో తెరాస ఎమ్మెల్యేల గెలుపు ఖాయమైని ఉద్ఘటించారు.'' గ్రామాలకు ఎమ్మెల్యేకార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఉయ్యాలవాడ, గుర్రాలగుంట తండా, టేకుల తండా, సత్య తండా, చాంప్ల తండా గ్రామ పంచాయతీల్లో పర్యటించారు.ఈ సందర్భంగా పలు సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ సర్పంచుల,అధికారలు . ప్రజా ప్రతినిధులు,బొబ్బాల ఉపేందర్ యూత్ సభ్యులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నిస్వార్థమైన సేవలందిస్తు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, మైనారిటీ బంధు ను అర్హులందకీ అందిస్తామని, గృహలక్ష్మి లబ్ధిదారులను మరో వెయ్యి మందికి ఇవ్వాలని సీఎం కేసీఆర్ను కోరినట్లు చెప్పారు. రాష్ట్రం రాబంధుల చేతుల్లోకి, మతవాదుల హస్తాల్లోకి వెళ్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నా రు. రానున్న వంద రోజుల్లో పార్టీ యంత్రాంగం కీలకంగా వ్యవహరించాలని, అప్రమత్తంగా లేకపోతే ఆగమైపోతామని సూచించారు. కేసీఆర్ మూడోసారి సీఎం అవుతున్నారని, ఇందులో ఏమాత్రం అనుమానం లేదని స్పష్టం చేశారు . 200 కోట్లతో నియోజకరవ్గ అభివృద్ధి ఫలాలు



తీసుకోచ్చామని మరో 18 కోట్ల నిధులు కావాలని సీయంని విన్నవించునునట్లు వివరించారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందున్నదని, రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు మనకే ఉందని పార్టీ స్పష్టం చేసారు. అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు అసత్యప్రచారం చేస్తున్నాయని, వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంపీపీ బాలు నాయక్, జెడ్పీటీసీ కమల రామనాథం,బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నున్న రమణ,మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, సర్పంచులు నున్న జయలక్ష్మి జగన్, ఎంపీటీసీ నున్న మల్లిఖార్జున్,రామరావు, పాండు నాయక్, బానోత్ జానకి వెంకట్రాం,నాగేశ్వర రావు, రాంచంద్రు నాయక్, చిక్క సత్యనారాయణ, సత్తి రెడ్డి,రాయల వెంకటేశ్వర్లు, వాంగుడోత్ వీరన్న, కోటిలింగం, హైమవతి,నాగమణి, పాల్గోన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరీ చేయాలని బీజేపీ ధర్నా

**తొర్రూర్, ఆగస్టు 17 (మనం న్యూస్):** బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగింది. అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరీ చేయకుండా కేసీఆర్ సర్కారు పేదలను మోసం చేస్తోందని తెలిపారు .కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇప్పటి వరకు 4కోట్ల ఇండ్లు కట్టించి పేదలకు అందించడం జరిగింది అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 1.25 లక్షల ఇండ్లకు 13,500 కోట్ల రూపాయలు ఇచ్చిందని,హడ్కో ద్వారా కూడా ఇండ్ల కోసం కోట్లాది రూపాయలు రుణంగా ఇప్పించింది అని అయినా కూడా కేసీఆర్ సర్కారు మాత్రం పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వకుండా దగా చేస్తూ కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటుంది అని తెలిపారు.గృహలక్ష్మి పదకం పేరుతో మరోసారి మోసం చేయడానికి కేసిఆర్ కుయుక్తులు పన్నుతున్నారని అని తెలిపారు.



అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు అందే వరుకూ బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, తొర్రూరు అర్బన్, రూరల్ మండలం అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్, ఎస్సీ మోర్చ మహా బాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు,పైండ్ల రాజేష్,విజయ్ కుమార్, వినయ్ శర్మ,జలగం రవి, గట్ల భరత్, కాగు నవీన్,నూకల నవీన్, సంతోష్, శివ, శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర లక్షల విలువైన నల్ల బెల్లం పట్టివేత

**కురవి, ఆగస్టు 17 (మనం న్యూస్) :** కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం కురవి ఎస్ఐ గోపి తన సిబ్బందితో అయ్యగారి పల్లి గ్రామంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా తెల్లవారుజామున సుమారు 5 గంటల 30 నిమిషాల సమయంలో అనుమానాస్పదంగా అశోక్ లైలాండ్ వాహనం రావటం



జరిగింది. వెంటనే పోలీస్ లు ఆపుటకు ప్రయత్నించగా వారిని చూసి వాహనం నుండి దిగి ఒకరు పారిపోగా, ఇద్దరిని పట్టుకోవడం జరిగింది. ఎస్ఐ గోపి తెలిపిన వివరాల ప్రకారం...మరిపెడ మండలం బీచురాజుపల్లి శివారు జర్పుల తండాకు చెందిన జర్పుల సురేష్, కురవి మండలం సూధనపల్లి గ్రామ శివారు మాలోత్ తండా కు చెందిన మాలోత్ రమేష్ లు ముఠాగా ఏర్పడి నల్లబెల్లం వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని కొన్ని రోజులుగా బెల్లం తీసుకొనివచ్చి అమ్మి అధిక మొత్తంలో అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నారు. అదే క్రమంలో ఇద్దరూ కలిసిఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ ప్రాంతం నుండి 70 బస్తాల నల్లబెల్లం, క్వింటా పటిక కొనుగోలు చేసి కాకినాడకు చెందిన గుబ్బుల కృష్ణార్జునుడు (కృష్ణ) ఆటో డ్రైవర్ అశోక్ లైలాండ్ వాహనంలో కురవి వైపుకు వస్తుండగా కురవి పోలీసులు పట్టుకొని 35 క్వింటాల నల్లబెల్లం, క్వింటా పట్టిక తో సహా అశోక్ లైలాండ్ వాహనాన్ని సీజ్ చేసి, ఇద్దరిని జర్పుల సురేష్ , ఆటో డ్రైవర్ గుబ్బుల కృష్ణార్జునుడు లను అదుపులో తీసుకొని కేసు నమోదు. చేసినట్లు ఎస్సు గోపి తెలిపారు. మాలోత్ తండా కు చెందిన మాలోత్ రమేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. పోలీసులు సీజ్ చేసిన నల్లబెల్లం, పట్టిక విలువ బహిరంగ మార్కెట్లో సుమారు 2.50 లక్షలు ఉంటుందన్నారు.



# విలేకరులను అభినందించిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**డోర్నకల్, ఆగస్టు 17 (మనం న్యూస్):** డోర్నకల్ మండలం లో జరుగుతున్న గ్రామ గ్రామానికి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతంగా కవర్ చేస్తూ ప్రజలకు సమాచారం చేరువేస్తున్న డోర్నకల్ మండలం విలేకరులను ఎంఎల్ఏ రెడ్యా నాయక్ అభినందించారు.ఈ సందర్భంగా శుభాశీస్సులు అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ రాజేందర్ సింగ్ ని తోటి విలేకరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ్, శ్రీనాథ్, సత్యనారాయణ, కృష్ణ, ప్రకాష్, సక్రాం, బయ్యా రాజు, రత్నావత్ చంద్రకాంత్, యాకేష్, బోయినపల్లి ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.